www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 10 అక్టోబర్ 2023



కాంట్రాక్టు కార్మికులకు రూ.5 వేలు వేతనం పెంపు

టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజాశక్తి- తిరుమల: టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. టీటీడీలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల కింద విధులు నిర్వహిస్తున్న దాదాపు 5వేల మంది ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు, ఎఫ్‌ఎంఎస్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాన్ని రూ.12 వేల నుండి రూ.17 వేలకు పైగా పెంచేందుకు మండలి ఆమోదం తెలిపింది. శ్రీలక్ష్మి శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్ ద్వారా టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఇకనుంచి ప్రతి సంవత్సరం 3శాతం వేతనం పెంచేందుకు ఆమోదం తెలిపారు. తద్వారా దాదాపు 6,600 మంది ఉద్యోగస్తులకు లబ్ధి చేకూరుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా టీటీడీలో సొసైటీల ద్వారా పనిచేస్తూ ఇపుడు కార్పొరేషన్‌లోకి మారిన ఉద్యోగస్తులకు వారి పనిని గుర్తిస్తూ ప్రతి రెండు సంవత్సరాల గత సేవలకు మూడు శాతం ప్రోత్సాహకంగా ఇచ్చేందుకు నిర్ణయించామని, దీన్ని 2023 అక్టోబరు నుండి అమలుపరిచేందుకు ఆమోదం తెలిపారు. అంతేగాక కార్పొరేషన్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఎవరైనా ఏకారణం చేతైనా అకాల మరణిస్తే రూ.2లక్షల నష్టపరిహారం వారి కుటుంబ సభ్యులకు అందించేందుకు ఆమోదం తెలిపారు. ఇఎస్ఐ వర్తించని శ్రీలక్ష్మి శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ వర్తింపచేసేందుకు ఆమోదం. అలాగే ఈ హెల్త్ స్కీమ్ టీటీడీ ఆధ్వర్యంలోని వైద్యశాలల ద్వారా ఆ ఉద్యోగస్తులకు ఆరోగ్యపరమైన చికిత్సను అందజేయడం జరుగుతుందని, దీని వలన దాదాపు 1500 మంది ఇఎస్ఐ వర్తించని ఉద్యోగస్తులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

తన మధురమైన కంఠం ద్వారా అన్నమాచార్య సంకీర్తనలకు విశేష ప్రాచుర్యం కల్పించిన టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకష్ణప్రసాద్‌కు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో వేలాది మంది సామాన్య భక్తులు గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి ఔటర్ రింగ్ రోడ్డుపైన సరైన వసతులు లేని తాత్కాలిక క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉంటున్నారని, వీరి సౌకర్యార్థం రూ.18కోట్లతో శాశ్వత క్యూలైన్లు, ఫుడ్ కౌంటర్లు, టాయ్‌లెట్లు, నారాయణగిరి విశ్రాంతి గృహం సర్కిల్, ఆళ్వార్ ట్యాంకు రోడ్డు సర్కిల్ వద్ద రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు పరిపాలన అనుమతికి మండలి ఆమోదం తెలిపింది.

తిరుమల మొదటి ఘాట్ రోడ్‌లో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుండి మోకాలిమెట్టు వరకు రోడ్డు పక్కన నడిచే భక్తులు ఎండకు, వర్షానికి ఇబ్బందులకు గురికాకుండా రూ.2.81కోట్లతో నడకదారి షెల్టర్లు నిర్మాణానికి టెండర్లు ఆమోదం. రూ.2.93కోట్లతో నారాయణగిరి క్యాంటీన్‌లో మూడో అంతస్తు నిర్మాణం, ఇతర అభివద్ధి పనులు చేయడానికి టెండరు ఆమోదం తెలిపారు. తిరుమలలో 63 ఏళ్ల క్రితం నిర్మించిన గాయత్రి సదన్, శ్రీవారి కుటీర్, టిబిసి- 53, టిబిసి- 64 తదితర 13 విశ్రాంతి గహాలను కాటేజ్ డొనేషన్ స్కీమ్ కింద పునర్నిర్మాణం చేసి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఆమోదం. ప్రతి సంవత్సరం టీటీడీ బడ్జెట్‌లో ఒక శాతం తిరుపతి అభివద్ధికి ఖర్చు పెట్టాలని మండలి నిర్ణయం తీసుకుంది. తిరుమలలో వరాహస్వామి విశ్రాంతి గహం వద్ద అధిక ట్రాఫిక్ దష్ట్యా భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనాల రద్దీని పూర్తిగా మళ్లించేందుకు రూ.10.80కోట్లతో వరాహస్వామి విశ్రాంతి గహం నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు, ఫుట్‌పాత్, డ్రెయిన్లు, వీధి దీపాలు, సైన్‌బోర్డులు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. శ్రీనివాసమంగాపురం దారిలో భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో, పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా దీన్ని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించి బిటి రోడ్డు, వీధిదీపాలు, డ్రెయిన్లు, సుందరీకరణ పనులు చేపట్టేందుకు రూ.25కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరుకు టిటిడి ఆమోదం తెలిపింది.

టీటీడీ పాఠశాలల్లో చదువుతున్న 3,259 మంది విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు 2023-24 విద్యా సంవత్సరం నుండి టీటీడీ మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోంది. గతంలో ఇస్కాన్ సంస్థ సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేసి సమీపంలోని టీటీడీ కళాశాలల హాస్టళ్ల నుండి పాఠశాలలకు మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తోంది. అన్నం, సాంబారు, కూర, రసం, చట్నీ, పెరుగు లేదా మజ్జిగను మెనుగా దిట్టాన్ని నిర్ణయించింది. ఇందుకుగాను సంవత్సరానికి రూ.2.63కోట్లకు పైగా వ్యయం చేయడానికి ఆమోదం తెలిపింది. దూరప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు తమ బస్సులు, ఇతర వాహనాలను అలిపిరిలో పార్క్‌చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో ప్రస్తుతం 130 వాహనాలను పార్క్ చేసేందుకు 2.47 ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉంది. రోజురోజుకూ పెరుగుతున్న యాత్రికుల సంఖ్యను దష్టిలో ఉంచుకుని అదనంగా మరో 156 బస్సులు, 683 కార్లు/జీపులు, 1325 ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా, 7అదనపు టాయ్‌లెట్లు, యాత్రికులు వంట చేసుకునేందుకు అనువుగా మూడు షెడ్లు నిర్మాణానికి మరో 11.34 ఎకరాలు అభివద్ధి చేసి, ఇక్కడ బిటి రోడ్లు, భూదేవి కాంప్లెక్సు వద్ద దర్శనటోకెన్లు పొందే భక్తులకు క్యూలైన్లు, లైటింగ్ తదితర వసతులు కల్పించేందుకు రూ.21.60 కోట్లతో పరిపాలన అనుమతికి ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, కమిషనర్ సత్యనారాయణ, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై సిఐటియు హర్షం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: టీటీడీ ధర్మకర్తల మండల సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడంపై సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో హర్షం తెలిపారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచడంపై ధన్యవాదాలు తెలిపారు. ఏళ్ల తరబడి కార్మికులు వెట్టిచాకిరీ చేస్తున్నారని వారి సమస్యలను పట్టించుకున్న నాథుడు లేరని, టీటీడీ ఛైర్మన్ హామీ మేరకురూ 5000లు వేతనం పెంచుతూ చేసిన నిర్ణయం పేద కార్మిక కుటుంబాలకు వెసులుబాటుగా ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. టిటిడిలో మిగిలిన కార్మిక సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి యాజమాన్యం సమస్యలను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పైసా.. ఇ.. రాయి.. తె.. చ్చుకో...

- ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు
- పట్టించుకోని రెవెన్యూ, పోలీసులు, అటవీశాఖ
- మామూళ్ల మత్తులో భుగర్భగనులు శాఖ


లారీలో తరలిపోతున్న తెల్లరాయి

ప్రజాశక్తి - బాలాయపల్లి

తెల్లరాయి అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకపోయినా అటవీ, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల్లో సైతం తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, పోలీసులు, అటవీ, భుగర్భగనులు శాఖ అధికారులు మామూళ్ళకు అలవాటపడి పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెల్లరాయి పడిందంటే వెంటనే రాత్రికి రాత్రి యంత్రాలు పెట్టి లోడేస్తున్నారు. అధికారపార్టీ నాయకులు అండతో మామూళ్ళు ఇస్తూ 60 నుంచి 100 అడుగులు లోతు లోడేస్తూ ఆయా మండలాల నుంచి తెల్లరాయి సరిహద్దులు దాటించేస్తున్నారు..

ప్రభుత్వ ఆదాయానికి గండి..

కొన్నేళ్లుగా ఆయా మండలాల్లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న తెల్లరాయి వ్యాపారంతో ప్రభుత్వాదాయానికి గండి పడుతోంది. ఒక్కో లారీ తెల్లరాయి రూ.1.50 నుంచి రూ.2 లక్షల వరకు ఉంటుంది. ఇలా వారానికి పదుల సంఖ్యలో తెల్లరాయి లారీలు, టిప్పర్ల ద్వారా రాత్రిళ్లు సరిహద్దులు దాటుతోంది. మరికొన్ని చోట్ల తెల్లరాయి పెద్దపెద్ద గుండ్లను ఎక్స్‌కవేటర్లతో పెకలించి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా రహస్య ప్రదేశానికి తరలించి, గూడూరు, బాలాయపల్లి, వెంకటగిరి ప్రాంతాల నుంచి కూలీలను తీసుకువచ్చి తెల్లరాయిని నాణ్యంగా మలుస్తున్నారు.

అధికారుల అండదండలతో రవాణా...


మండలంలోని నాయుడుచెరువు కండ్రిగ, కడగుంట, మన్నూరు, నిండలి, బాలాయపల్లి, అలిమిలి, పల్లిపాడు, పిగిలాం, జార్లపాడు, ఇక గూడూరు రూరల్ మండలం గొల్లపల్లి, వెడిచర్ల, కొమ్మనేటూరు, కొండగుంట, చెమిర్తి, కందలి, తుంగపాళెం, నెర్నూరులు వద్ద ఉన్న చెరువు, అటవీ భూముల్లోనూ సమీపంలో పోరంబోకు భూముల్లోనూ తెల్లరాయి తవ్వకాలను యథేచ్ఛగా సాగిస్తున్నారు. అంతేకాక అసైన్డ్‌మెంట్ భూముల్లోనూ తవ్వకాలు సాగిస్తున్నారు. కొన్నిచోట్ల అగ్రిమెంట్ భూముల లబ్ధిదారులకు ఎంతోకొంత నగదు ముట్టజెప్పి తరలిస్తున్నారు. నాయుడుచెరువు కండ్రిగ ప్రాంతాల్లో అర్ధరాత్రి ఎక్స్‌కవేటర్లను ఉపయోగించి తవ్వకాలు జరిపి రాత్రికిరాత్రే టిప్పర్ల ద్వారా తరలించారు.

మామూళ్ల మత్తులో అధికారులు..

తెల్లరాయి తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నా అధికారుల మామూళ్ల మత్తులో దాడులు మాత్రం శూన్యం. అసైన్డ్ భూముల్లో జరుపుతున్న తవ్వకాల వల్ల భూములు ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి. సంబంధిత అధికారులకు తెలిసినా ప్రజలు సమాచారం ఇస్తున్నా వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

యథేచ్ఛగా అక్రమ రవాణా...

ఎక్కడైనా తెల్లరాయి తవ్వకాలు జరపాలంటే రెవెన్యూశాఖకు దరఖాస్తు చేసుకోవాలి. అనుమతులు పొందిన తరువాతే తవ్వకాలు జరపాలి. అలాగే కూలీలకు లేబర్‌చట్టం కింద కనీసం వేతనం చెల్లించడంతోపాటు ఎనిమిది గంటలు పని చేయించాలి. పనిచేసే చోట అన్ని సౌకర్యాలు కల్పించాలి. సేకరించిన తెల్లరాయిని తరలించాలన్నా అనుమతి తప్పనిసరి. ఇలాంటిదేమీ లేకుండా అధికారపార్టీ నాయకులు అండదండలతో తెల్లరాయిని తరలించేందుకు అక్రమార్కులు అనుమతులు మాకు వద్దు అని యథేచ్ఛగా రవాణ చేస్తున్నారు.


జెసిబితో లోడుతున్న తెల్లరాయి

తెల్లరాయి అక్రమంగా తరలిపోతున్న మార్కెటింగ్ చెక్‌పోస్టులు, అటవీశాఖ చెక్‌పోస్టులు అధికారులు పట్టించుకోకుండా లారీలు వదిలేయడం వల్లే అక్రమ రవాణా ఎల్లలు దాటుతుంది. ఇక ఆ శాఖ సిబ్బంది వీలున్న సమయంలో వచ్చి సంతకాలు చేసి పోతుంటారు. అటవీ, పోలీసు, మార్కెటింగ్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో దష్టిసారిస్తే తెల్లరాయి అక్రమ వ్యాపారానికి చెక్‌పెట్టవచ్చని పలువురు అంటున్నారు.

తిరుమల చేరుకున్న తెలంగాణ సిఎం కుటుంబం

ప్రజాశక్తి- తిరుమల: తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సతీమణి, కుటుంబసభ్యులు సోమవారం తిరుమలకు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడి ఉనంచి రోడ్డు మార్గంలో తిరుమల చేరుకున్నారు. వీరికి టిటిడి అధికారులు సాదరంగా స్వాగతం పలికి వసతి ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని కేసీఆర్ కుటుంబ సభ్యులు దర్శించుకోనున్నారు.

ప్రజావిధానాలపై వర్క్‌షాప్

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: మెరుగైన సమాజ నిర్మాణం కోసం నిజజీవితంలో అవలంభించాల్సిన ప్రజావిధానాలపై స్థానిక ఐఐటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో సోమవారం రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. నిపుణులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఐఐటీ విద్యార్థులకు మెరుగైన ప్రజా విధానాలపై ఉపదేశించారు. క్షేత్రస్థాయిలో కేస్ స్టడీస్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, రిటైర్డ్ ఐఎస్ అధికారులు ఆర్.సుబ్రహ్మణ్యం, పిఎస్.ద్వివేది, విజయానంద, రాజీవ్ సదానందన్, సీతారాం జనార్థన్ కుంటే, ఆర్.సుబ్రహ్మణ్యం, జులనియా, సంధ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ల పరిశీలన

ప్రజాశక్తి- తిరుపతిటౌన్ : బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల ఎటిపి అనుసందాన్న సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పరిశీలించి (ఎసిసిఇపిటి ఇఎన్‌సిఇ టిఇఎస్‌టి పిఆర్‌ఓసి ఇఎస్‌ఎస్) పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి సూచించారు. సోమవారం మధ్యాహ్నం రేణిగుంట వద్ద గల వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కాంపౌండ్‌లో గల ఈవిఎం గోడౌన్‌లో ఎన్నికల బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల అనుసంధాన ప్రక్రియను పరిశీలించి పలుసూచనలు చేశారు. తిరుపతి జిల్లాకు అందిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ బెల్ ఇంజనీరింగ్ అధికారులు గత మాసం 28 నుండి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అనుసంధాన ప్రక్రియ (ఎటిపి) ప్రారంభించడం జరిగిన విషయం తెలిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ఎన్నికలకమిషన్ ఎస్‌ఓపి నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సాకేంతిక లోపాలు ఉన్న వాటిని వేరు చేయాలని, వాటిని ఎన్నికల కమిషన్‌కు తెలియజేసి వాటి స్థానంలో మార్పు జరగాల్సి ఉంటుందని సూచించారు. ఎటిపి పూర్తి అయిన వెంటనే (ఎఫ్‌ఎల్‌సి) ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంటుందని సూచించారు. వివి పాట్ డమ్మీ సింబల్స్ చెకస్లిప్స్ క్రాష్ మిషన్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో డిప్యూటి కలెక్టర్ లీగల్ సెల్, ఇవిఎంల నోడల్ అధికారి శ్రీనివాసులు, డిప్యూటి కలెక్టర్ జిఎన్‌ఎస్‌ఎస్ కోదండ రామిరెడ్డి, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు , బెల్ ఇంజనీర్లు , సిబ్బంది వున్నారు.

రెండో రోజు కొనసాగిన సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో సోమవారం దాదాపుగా 500 మంది విద్యార్థులు సర్టిఫికెట్లను పరిశీలన చేసుకున్నారని డైరెక్టర్ ఆచార్య శ్రీమురళి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విభాగాల వారీగా పిలిచినప్పుడు క్రమపద్ధతిలో సర్టిఫికెట్లను పరిశీలన చేసుకోవాలని సూచించారు. పరిశీలన అనంతరం ఆయా విభాగాలలో వారు సంబంధిత విభాగాలలోని కార్యాలయాలలో పరిశీలన సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం డిఓఎ అధికారులు ఇచ్చిన పత్రాన్ని ఆయా విభాగాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. విద్యార్థులు మూడు సెట్ల జిరాక్స్ కాపీలను పరిశీలనకు తీసుకొని రావాలని సూచించారు. సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సర్టిఫికెట్ల పరిశీలన కోసం వచ్చిన విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడ్డారు. వారికి బయట కార్యాలయం బయట సరైన బోర్డు లేదని, తాగునీటి సదుపాయం కల్పించలేదని పిల్లల తల్లిదండ్రులు వాపోయారు. వర్శిటీలో జిరాక్స్ సదుపాయాలు కూడా సమీపంలో లేవని తీవ్ర ఇబ్బంది పడడం జరిగిందని ఇప్పటికైనా వర్సిటీలో పరిపాలన భవనం వద్ద జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.



ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి : సిపిఎం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇస్తున్నప్పటికీ పరిష్కారం మాత్రం ఉండడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు సమస్యలు పరిష్కరించమని తహశీల్దారులకు, సంబంధిత శాఖలకు, అధికారులకు అర్జీలు పంపుతున్నప్పటికీ ఆన్లైన్లో నమోదు అవుతున్నప్పటికీ పరిష్కారం మాత్రం ఉండడం లేదని విమర్శించారు. పెళ్లకూరు మండలం నెలబల్లి రెవెన్యూ అక్కగారిపేట దళితుల భూములు నేషనల్ హైవేకి తీసుకున్నారని, వారిలో ఐదు మందికి పరిహారం చెల్లించకపోగా భూములు కూడా చూపకుంగా గత రెండేళ్లుగా ఆఫీసుల చుట్టూ తిప్పుకోవడం చూస్తుంటే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. ఇదే విషయంపై బాధితులు జిల్లా కలెక్టర్‌కి అర్జీ సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే ఓజిలి మండలంలోని వీర్లగునపాడు రెవెన్యూకు చెందిన భూములను గూడూరు మండలం కాంద్ర గ్రామస్తులు సాగు చేసుకుంటున్నారని, ఈ భూములపై పెంచలరాజు అని భూస్వామి కన్నుపడి సుమారు 50 ఎకరాలపైగా ఆక్రమించుకొని ఇనుపకంచె వేసి అనుభవిస్తున్నప్పటికీ అక్కడ తహశీల్దార్‌కి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం శోచనీయం అన్నారు. నివేదికలపై అధికారులకు పంపుతున్నామని చెప్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఇదేవిధంగా రేణిగుంట మండలం తారకరామానగర్, సుందరయ్య కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఒకరికి విద్యుత్ మీటర్లు ఇచ్చి ఎక్కువ మంది పేదలకు మీటర్లు ఇవ్వకుండా చీకటిమయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి తెలియజేయడం జరిగిందని ఇకనైనా ప్రజల సమస్య పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హేమలత, సంక్రాంతి వెంకటయ్య, రాపూర్ సుబ్రహ్మణ్యం, సత్యశ్రీ, రాజా శివానందం, గోపి, గోవిందు, జయంతి తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్ : ఖాళీ స్థలాల్లో చెత్తను వేయడం, నిల్వ వుంచుకోవడం చేయరాదని, దీనివలన దోమలు పెరగడం, క్రిమికిటకాలకు నివాసాలుగా మారడం జరుగుతుందని, వెంటనే నగరంలోని ఖాళీ స్థల యజమానులు తమ స్థలాలను శుభ్రం చేయించుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత అర్జీలను స్వీకరించారు. కొర్లగుంట మారుతీనగర్ నుండి వచ్చిన ఓ పిర్యాధులో తమ ఇంటి పక్కన వున్న ఖాళీస్థలంలో చెత్త వేస్తున్నారని, అందువలన పాములు, పురుగులు వస్తున్నాయనే పిర్యాధుపై కమిషనర్ స్పందిస్తూ తమ సిబ్బంది పరిశీలించి తగుచర్యలు తీసుకుంటారని చెప్పారు. సదరు పిర్యాదుపై కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ఖాళీస్థలాల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలాల్లో చెత్తవేసే వారిని గుర్తించి తగు జరిమానాలు విధించాలని శానిటేషన్ సిబ్బందికి సూచనలు జారీచేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్‌కు 29, స్పందనకు 33 పిర్యాధులు అందాయి. వచ్చిన పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కెఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, సిటీ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సర్వేయర్ దేవానంద్, సూపర్డెంట్లు, డీఈలు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.



'ఓల్డ్ స్పేస్ వీక్' కి విశేష స్పందన



ప్రజాశక్తి -వరదయ్యపాలెం: ఓల్డ్ స్పేస్ వీక్ సందర్భంగా శ్రీహరికోట లోని షార్ వారు ఇప్పటివరకు ప్రయోగించిన ఉపగ్రహాల నమూనాలను ప్రత్యేక వాహనంలో విద్యార్థుల సందర్శనార్థం సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉంచారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్త (డిప్యూటీ జనరల్ మేనేజర్) బాలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలని, ఏ పట్టణాలకు పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతస్థాయి నుండి మీలోని నైపుణ్యం గుర్తించి పూర్తిగా అన్నివిధాల సహాయ సహకారాలు అందించే వాతావరణం సొసైటీలో ఉందని అన్నారు. ప్రస్తుతం పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, పోటీ ప్రపంచంలో పోటీపడి సక్సెస్ దిశగా అడుగులు వేయాలని సూచించారు. అలాగే దేశం అన్నిరంగాల్లో ప్రపంచ స్థాయిలో పోటీ పడుతుందని ప్రపంచం మన దేశం వైపు చూస్తుందని ఈ దేశ సంపద విద్యార్థులు యువకులేనని వచ్చే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు సరస్వతి మాట్లాడుతూ ఇటువంటి విజ్ఞాన భాండాగారమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సజనాత్మకత నైపుణ్యం వంటివి అలవరుతాయని అంతమంచి కార్యక్రమం నిర్వహించిన షార్ సభ్యులను కతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ఆపివేయాలి : సిపిఎం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: ఇరుకైన ప్రదేశంలో నిబంధనలకు విరుద్ధంగా ఐదు అంతస్తుల భవన నిర్మాణాన్ని సాగిస్తున్న బికేఎం ఇన్‌ఫ్రా కట్టడాన్ని ఆపివేయాలని సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తిరుపతి మున్సిపల్ పార్కు ఆనుకుని ఉన్న మధురానగర్‌లో 30 అడుగుల రోడ్డు కూడాలేని ప్రాంతంలో పది మీటర్లు కట్టడానికి మాత్రమే అనుమతి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి 18 మీటర్ల ఎత్తైన కట్టడాన్ని బిల్డర్స్ నిర్మిస్తున్నారని ఇది ప్రజలకు తీవ్రఅసౌకర్యం అవుతుందని సుబ్రమణ్యం ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 60 అడుగుల రోడ్డు ఉన్నచోట కట్టాల్సిన కట్టడాన్ని 30 అడుగుల రోడ్డు కూడా లేనిచోట కట్టడం సమర్థనీయం కాదని అన్నారు. మున్సిపల్ అధికారులు నోటీసులు పంపినా, హైకోర్టు అభ్యంతరాలు పెట్టినా అత్యంత వేగంగా పని జరుగుతున్నదంటే దీని వెనక అధికార పార్టీ నాయకుల అండ ఉన్నదని ఆయన ఆరోపించారు. తిరుపతి నగరంలో అక్రమ కట్టడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టకపోతే పెద్దఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఆయన ఆ ప్రకటనలో హెచ్చరించారు.

హౌసింగ్ ఏఈ తీరుపై విమర్శలు

పని చేయరు.. పత్తా ఉండరు..?

ప్రజాశక్తి- తొట్టంబేడు:

మండల గృహ నిర్మాణశాఖ ఏఈ తీరు నానాటికీ తీసికట్టుగా మారుతోంది.. హౌసింగ్ లబ్ధిదారులకు పనిచేసి పెట్టరు. కార్యాలయంలో పత్తా ఉండరన్న విమర్శలూ ఉన్నాయి. వివరాల్లోకి వెళ్లితే.. ప్రస్తుతం మండల గహ నిర్మాణశాఖ ఏఈగా అలీ పని చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఏఈగా పనిచేస్తున్న సుబ్రమణ్యం శ్రీకాళహస్తి రూరల్ మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో శ్రీకాళహస్తి అర్బన్ గహనిర్మాణ శాఖ ఏఈగా పనిచేస్తున్న అలీ తొట్టంబేడుకు వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టి సుమారు ఆరు నెలలు గడుస్తున్నా కార్యాలయంలో సరిగ్గా అందుబాటులో ఉండడం లేదన్న ఆరోపణలున్నాయి. దీంతో వివిధ సమస్యల పరిష్కారం కోసం సుదూరాల నుంచి హౌసింగ్ కార్యాలయానికి వస్తున్న ప్రజలకు నిరీక్షణ, ఆగచాట్లు తప్పడం లేదు.



ఏఈ ఎప్పుడొస్తాడన్న సమాచారం కూడా ఉండకపోవడంతో లబ్ధిదారులు రోజంతా నిరీక్షించి నిరాశగా ఇళ్లకు తిరిగి వెళ్లిల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. జగనన్న గహనిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలంటూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నా ఈ అధికారి మాత్రం ఉన్నత అధికారుల ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తున్నారు. ఆయనకు నచ్చినపుడు కార్యాలయానికి వస్తారు.. ఇష్టమున్నంతవరకు ఉంటారు... వెళ్ళిపోతుంటారు. ఈ కార్యాలయంలో ఈయన చెప్పిందే వేదం ఉన్నతాధికారులు కూడా ఈయన కన్నుసన్నల్లో ఉంటారని ఆయనే అంటున్నారన్న విమర్శలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఉన్న ఏఈ గహనిర్మాణాల పనుల్లో చురుగ్గా ఉంటూ లబ్ధిదారులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్లు వెన్నంటే ఉంటూ టార్గెట్లు పూర్తిచేసుకుంటూ వెళ్లేవారు. అయితే ప్రస్తుతమున్న ఏఈ లబ్ధిదారులతోనూ సఖ్యత లేకుండా కాంట్రాక్టర్లతోను సమన్వయం లేకుండా ఆయన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు చెబుతున్నారు. ఏ ఏఈ కార్యాలయంలోనే కాదు.. ఫోన్‌లో సైతం అందుబాటులో ఉందటం లేదు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన హౌసింగ్ లబ్ధిదారులు ఏఈ కార్యాలయంలో లేకపోతే కనీసం ఫోన్ లోనైనా సమాచారం అందించాలని ఆయనకు పలుమార్లు ఫోన్ చేసినా కూడా ఫోను కూడా ఎత్తిన పాపానపోలేదని లబ్ధిదారులు కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏఈపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎస్‌సి, ఎస్‌టి భూములు ఆక్రమణ దారుణం

సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు



మాట్లాడుతున్న బాధిత రైతులు

ప్రజాశక్తి -బాలాయపల్లి : మండలంలోని కోటం బెడ్ గ్రామంలో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూములను అదే గ్రామానికి చెందిన ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు ఆక్రమించడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన కోటంబేడు గ్రామస్తులతో మాట్లాడుతూ సుమారు 30 ఎకరాలు భూమిని సాగు చేసుకుంటుంటే ఆ భూములను పెత్తందా రులు ఆక్రమించి ఆన్ లైన్ లలో నమోదు చేసుకోవడం దారుణం అన్నారు. తమ జీవ నాధారం ఆ భూములను కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం ఉన్నట్లా..? లేనట్లా..? పేదలు సాగు చేసుకుంటున్న భూములను ఆక్రమించి ఆ భూములను రెవెన్యూ శాఖ అధికారులు ఆన్లైన్లలో నమోదు చేసి పేదల నోరు కొట్టడం తగదు' అని మండిపడ్డారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకోవడంతో రెవెన్యూ అధికా రులు వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎస్సీ, ఎస్టీలు సాగు చేసుకున్న భూములను వారికి ఇప్పించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

భార్యను చంపిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తన జల్సాలకు అడ్డొస్తున్నారని భార్యను, బామ్మర్దిని హత్య చేసిన నిందితుడిని అలిపిరి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అలిపిరి పోలీసు స్టేషన్ లో జరిగిన సమావేశంలో ఈస్ట్ డిఎస్పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ఢర్ల్ కుర్దు పూర్ల రోడ్డు నవజీవన్ నగర్ కు చెందిన యువరాజ్ సాంబాజీ నర్వాడే కు 12 సంవత్సరాల క్రితం మనీషా యువరాజు నర్వాడే తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడికి చిన్నతనం నుంచి అంగవైకల్యం. మేస్త్రి పనులు చేసుకుంటున్న యువరాజు చెడులు వాటిలకు బానిసై, తన సంపాదన మొత్తం చెడు అలవాటులకు జల్సాగా ఖర్చుపెట్టేవాడు. కుటుంబ పోషణ, చిన్న కుమారుడి వైద్య చికిత్సలకు కూడా ఖర్చు చేసేవాడు కాదు. ఈ క్రమంలో కుటుంబానికి చెందిన ఇంటి స్థలాన్ని రూ.40 లక్షలకు అమ్మేసి జల్సాలు చేశాడు. దీన్ని ప్రశ్నించినందుకు భార్యను, బావమరిది హర్షవర్ధన్ క్లైలాడ్ దుద్ధుల్ ను చంపేస్తానని బెదిరించి, ఏడాది క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి హైదరాబాద్ గోవా వంటి ప్రాంతాల్లో తిరుగుతూ జల్సా చేసేవాడు. భార్య బామ్మర్ది ఇద్దరినీ ఫోన్ చేస్తూ వారు బాధలు చెబుతూ తనకు సంతోషం లేకుండా చేస్తున్నారని అందుకు వారిద్దరిని వదిలించుకోవాలని పథకం వేశాడు. నాలుగు రోజుల క్రితం తాను తిరుపతిలో ఉన్నానని స్వామిని దర్శించుకొని ఇంటికి వెళ్దాం రమ్మని చెప్పి వారిద్దరిని పిలిపించాడు. నాందేడ్ నుంచి హైదరాబాదుకు ట్రైన్ టికెట్ బుక్ చేసి, హైదరాబాదు నుంచి తిరుపతికి ఫ్లైట్ టికెట్లు బుక్ చేసి ఈనెల 5వ తేదీన తిరుపతికి రప్పించు కున్నాడు. తిరుపతి కపిల తీర్థం సమీపంలోని ఓరియన్ హోటల్ లో రూమ్ తీసుకొని ఉన్నారు. భార్య బామ్మర్ది ఇద్దరూ అర్ధరాత్రి గదులు నిద్రించే సమయంలో కత్తి తీసుకొని వారిద్దరిని విచక్షణ రహితంగా నరికి హత్య చేశాడు. హోటల్ నిర్వాహకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గురించి గాలింపులు చేపట్టి ఎనిమిదో తేదీ సాయంత్రం ఐదు గంటలకు అన్నమయ్య సర్కిల్ వద్ద అతని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ అబ్బన్న, ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని స్థానిక శివమ్ కళ్యాణ మండపం వద్ద ట్రాన్స్‌జెండర్లకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా న్యాయవాదులు ట్రాన్స్ జెండర్స్ తో ముఖా ముఖి మాట్లాడారు. సమాజంలో ట్రాన్స్ జెండర్స్ కు ఏర్పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. అందరితో సమానంగా, స్వేచ్ఛగా జీవించే హక్కును భారత రాజ్యాంగం ట్రాన్స్ జెండర్లకు కల్పించి ఉన్నారు. న్యాయవాదులు గుమ్మల రాజేశ్వరరావు, గరికపాటి రమేష్ బాబు, అరుణ్, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు పంపిణీ



నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దాతలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో రోటరీ చేయూతలో భాగంగా నిరాశ్రయులకు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో గూడూరులోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో రోటరీ చేయూత లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి నిర్విరామంగా ప్రతి నెల రోటరీ చేయూతను దాతలు సహకారంతో నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లోనూ క్లబ్ అధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. .ఈ కార్యక్రమానికి దాతగా తాళ్లూరు సిద్ధయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు తాళ్లూరు శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్ , ధనుంజయ రెడ్డి, ఎస్ఎల్ఎన్ బాబు, బలరాం రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దాతలు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కోటమ్మ ఆలయంలో విశ్వనాథ పురం అగ్రహారం గ్రామానికి చెందిన కార్తికేయ మినరల్ అధినేత రాయపు సుబ్రహ్మణ్యం, అన్నపూర్ణ దంపతుల ద్వితీయ కుమారుడు రాయపు సోహిత్ మిత్రా మొదటి సంవత్సరం జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు కోటమ్మ ఆలయ చైర్మన్ నల్లపరెడ్డి జగమోహన్ రెడ్డి, కోట ఎస్ఐ పుల్లారావు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొట్టమొదట భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. రాయపు సోహిత్ మిత్రా జన్మదినం సందర్భంగా కోట పట్టణంలోని పలు చోట్ల నుండి, అగ్రహారం గ్రామానికి చెందిన పలువురు వృద్ధులకు దుప్పట్లు అందించారు. 300 మందికి బిరియాని భోజనం అందించారు. హాజరైన ప్రతి ఒక్కరూ సోహిత్ మిత్రాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి హరీష్, చంద్రా రెడ్డి, శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య, వెంపులూరు బాబురావు, పన్నగాం సాయి, టీడీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు పాల్గొన్నారు.

స్తంభించిన రేషన్ పంపిణీ సర్వర్ మిషన్లు



అధికారులకు వినతిపత్రం అందించేందుకు వచ్చిన రేషన్‌సరుకుల పంపిణీ సిబ్బంది

ప్రజాశక్తి -ఏర్పేడు: రేషన్ సరుకుల సర్వర్ మిషన్లు పని చేయడం రేషన్ బియ్యం వేసే వారు ఏర్పేడు మండలం రెవెన్యూ కార్యాలయం వద్ద అధికారులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం వేసేటందుకు గ్రామంలోకి వెళ్లినప్పుడు సర్వర్ మిషన్లు సరిగా పనిచేయక గ్రామస్తుల నుంచి అసపనం వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. మిషన్లు సరిగా పనిచేయలేదని గంటల తరబడి క్యూలో వృద్ధులు, మహిళలు వేచి వున్నా పని చేయడం లేదని తెలిపారు. ఏర్పేడు మండల గ్రామ ప్రజలందరికీ ఇదే పరిస్థితి ఎదురవుతోందని రేషన్ బియ్యం పంపిణీ చేసేవారు ఆవేదన వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తు వైసిపి నాయకులు

ప్రజాశక్తి- ఏర్పేడు: సీతారాంపేట గ్రామపంచాయతీ లోని ఎస్సీ కాలనీలో శ్రీవరం నరసయ్య భార్య శ్రీ వరం మల్లెమ్మ మృతి చెందారు. వారు నిరుపేద కుటుంబీకులు కావడంతో గ్రామ సర్పంచ్ చేమూరు నిర్మల నాగరాజ్ ఎమ్మెల్యేకి, వైసిపి మండల ఇన్‌చార్జి గున్నేరు కిషోర్ కుమార్ రెడ్డికి విషయం తెలిపి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి స్పందించి ఆర్థిక సహాయాన్ని ఏర్పేడు మండల ఇన్చార్జ్ గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పేద సభ్యులు శ్రీ వరం చంగల్ రాయులు వారి కుటుంబానికి గున్నేరు కిషోర్ కుమార్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి 10వేల రూపాయలు అందించారు. ఈ విషయమై గ్రామస్తులు ఎమ్మెల్యేకి వారి కుటుంబా నికి, ఏర్పేడు మండలం ఇన్‌చార్జికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీ వరం సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష'తో ఇంటింటికీ కార్పొరేట్ వైద్యం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే ఒక పథకాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చి ప్రతి పేద ప్రజల ఇంటికి మంచి వైద్యాన్ని అందించాలని ఆలోచనతో కృషి చేస్తున్నారని రాష్ట్ర మంత్రి ఆర్‌కెరోజా సోదరులు వై.రాంప్రసాద్ రెడ్డి అన్నారు. వడమా లపేట మండలం టి.సి.అగ్రహారం గ్రామంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ పేదల అభివృద్ధిని ఒకవైపు, సంక్షేమాన్ని ఒక వైపు అందిం చడమే కాకుండా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నారని వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రతి కుటుంబంలో ప్రతి మనిషికి ఆరోగ్యాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట మండల ఎంపీపీ, విజయలక్ష్మి. తహాశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో భానుమూర్తి, ఎంపీటీసీలు సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైసిపి కన్వీనర్, మండల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ బోరు మోటార్ వైర్లు, స్టార్టర్లు చోరీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కనమనంబేడు, గాజుల పెళ్లూరు, గ్రామాలలోని పంట పొలాలలో ఉన్న వ్యవసాయ బోరు మోటర్లు కు అమర్చిన వైర్లు, స్టార్టర్లను గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు రైతులు వాపోయారు. వ్యవసాయ బోరు మోటార్ వైర్లు స్టార్టర్లు చోరీకి గురికావడంతో మోటార్లు పనిచేయకపోవడంతో పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. చోరీలతో సుమారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని మూడు నెలలుగా చోరీలు జరుగుతున్నాయని వాపోతున్నారు.

అనుమతుల్లేని మైనింగ్‌ను అడ్డుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు , చిల్లకూరు మండలాల్లో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ తవ్వకాలను అరికట్టాలని గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వెంకట గిరి ఇన్‌చార్జ్ పంటా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ తవ్వకాలు విపరీతంగా సాగుతున్నా యని అధికారులకు తెలిపినా పట్టించు కోవడం లేదన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను దౌర్జన్యం గా తీసుకొని సిలికా, గ్రావెల్, తెల్లరాయి మైనింగ్ తవ్వకాలు నిర్వహిస్తున్నారని వీటిపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు .ఈ కార్యక్రమంలో దర్శి నాగభూషణం, పూల చంద్రశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా




ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ మెరుగైన వైద్యం



ప్రజాశక్తి -కెవిబి పురం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఎంపీడీవో రామచంద్రయ్య అన్నారు. కేవిబి పురం మండలంలోని మిద్ది కండ్రిగ సచివాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లో ఎంపీడీవో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రయ్య మాట్లాడుతూ కేవి బి పురం మండలంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందిం చేందుకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి వాలంటీర్, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ కార్యదర్శులు వచ్చి పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి టోకెన్ ఇచ్చి, ఆరోగ్య సురక్ష శిబిరానికి తీసుకువచ్చి వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రజలు నేరుగా వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో చిన్నపిల్లలకు, గర్భిణీ సమస్యలు, జనరల్ మెడిసిన్, కంటి వైద్యం అందిస్తున్నారని అన్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 800 మంది సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశామని అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితులపై నివేదిక తయారు చేసి ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కల్పిస్తారన్నారు. ప్రజలందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని కుటుంబానికి యూటీయఫ్ ఆర్థిక సాయం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలో ఇటీవల మరణించిన సిహెచ్ సుబ్రమణ్యం యూటీయఫ్ కుటుంబ సంక్షేమ పథకంలో సభ్యుడుగా ఉన్నందున ఆయన కుటుంబానికి యూటీయఫ్ తరపున రూ. 1,25,000 చెక్కును ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు ఆ సంఘ నాయకులతో కలసి అందించారు. ఈ కార్యక్రమంలో యూటీయఫ్ జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్, కుటుంబ సంక్షేమ పథక కార్యదర్శి రాజేష్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్, బాబు, దొరవారిసత్రం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దిలీప్ కుమార్, హుస్సేన్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

జగనన్న ఆరోగ్య సురక్ష తో ఇంటి వద్దకే వైద్యం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో వైద్యం కోసం పేదల నుండి పెద్దల వరకు ఎవరూ ఇబ్బంది పడకుండా వారి ఇంటి వద్ద మెరుగైన వైద్యం అందించటానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటివద్దే వైద్యం అందిస్తున్నారని పల్లమాల గ్రామ సర్పంచ్ జొన్నల రమణమ్మ తెలిపారు. మండలంలోని పల్లమాల గ్రామ సచివాలయంలోని వైయస్సార్ క్లినిక్ వద్ద సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా ఉచితంగా 7 రకాల పరీక్షలు చేసి మందులు ఉచిత కళ్ళజోళ్ళు ఇచ్చి వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారన్నారు. వైద్యాధికారి మాధవి ఆధ్వర్యంలో వైద్యులు రాజేష్, రుక్మిణీదేవి, అరుంధతి లు 461 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు షుగర్, బిపి ,రక్త పరీక్షలు చేశారు బాలింతలు గర్భవతులు దీర్ఘకాలిక వ్యాధులు తగిన బరువు లేని పిల్లలు క్షయ, కుష్టు, వ్యాధులు కలిగిన వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు, వృద్ధులకు కంటి పరీక్షలో చేసి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ , పెద్ద చికిత్సలు అవసరమైతే మెరుగైన డాక్టరు వైయస్సార్ ఆరోగ్యశ్రీ కింద రెఫెరల్ చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు ,గ్రామ కార్యదర్శి, మునికృష్ణ, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కోట : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లో ప్రజలకు పలు వ్యాధులు నిర్ధారణ అయి వాటికి వైద్యం కూడా అందుతోందని కోట ఎంపిడిఓ మారేళ్ళభవాని అన్నారు. సోమవారం కోట మండలంలోని గూడలి పంచాయతీలోని చంద్రశేఖరపురం గ్రామంలో గూడలి ఉపసర్పంచ్ పల్లెమల్లు విజయసారధి రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో ఉండే పలువురు ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకున్నారు. పలువురు వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు చేసుకుని మందులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్,వైసీపీ సీనియర్ నాయకులు నాగయ్య,వైద్య, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వండి : మాజీ ఎంపి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మొదటి సెమిస్టర్ నాలుగో సెమిస్టర్ బీఫార్మసీ పరీక్షలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. సోమవారం సాయంత్రం పరిపాలన భవనం వద్ద హాల్ టికెట్ అందక బాధపడుతున్న బీఫార్మసీ విద్యార్థులను చూసి చలించిన తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ ఎస్వియు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రార్ కు విద్యార్థుల సమస్యలను వివరించి ప్రస్తుతానికి 40 శాతం కన్నా ఎక్కువ మంది హాజరు శాతం ఉన్న విద్యార్థులకు పరీక్షలకు అనుమతించాలని సూచించినట్లు వెల్లడించారు. అయితే ఉన్నతాధికారులు ఆయన మాటను పూర్తి స్థాయిలో అమలుపరచలేదని విద్యార్థులు వాపోతున్నారు. విలేకరులతో బీఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్, సిడిసి డీన్ అయిన ఆచార్య అప్పారావు మాట్లాడుతూ రూల్ ప్రకారం విద్యార్థులకు 60 శాతం కన్నా తక్కువ హాజరు శాతం ఉంటే పరీక్షకు అనుమతించేది లేదని ఖరాఖండిగా చెప్పారు. చివరికి విద్యార్థులు తల్లిదండ్రులు వచ్చి వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ లను బతిమాలినా అనుమతించకపోవడంతో చివరకు విద్యార్థినులు నిరాశగా వెనుతిరిగారు. తిరుపతి మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ విద్యార్థుల సమస్యలను ఒకసారి పరిశీలించి అనువదించాలని కోరిన పట్టించకపోవడం పట్ల విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు జన్యం మల్లికార్జున, చంద్రశేఖర్లు మాట్లాడుతూ ప్రిన్సిపల్ ప్రతిరోజు కళాశాలకు వెళ్లి విద్యార్థులు, అక్కడ బోధిస్తున్న బోధన సిబ్బంది, కెమికల్స్, పరికరాలు, లాబ్లు వంటి సదుపాయాలను పర్యవేక్షిస్తే విద్యార్థులు భయంతో కచ్చితంగా తరగతులకు హాజరయ్యేవారని అలా చేయని పక్షంలో "యథా రాజా తథా ప్రజా " కళాశాల పరిస్థితి తయారయిందని తీవ్రంగా విమర్శించారు. బీఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం 8 గంటల వరకు పరిపాలన భవనం వద్ద ఉన్నతాధికారులకు విన్నవించుకున్న తమ అభ్యర్థులను అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నేతలు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘం క్యాంపస్ అధ్యక్షులు జన్నె మల్లికార్జున, చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ నేతలు క్యాంపస్ అధ్యక్షుడు సుందర్రాజు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైసిపిని ఆదరించండి : హర్షిత్ రెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం : మండలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి మళ్లీ రానున్న ఎన్నికల్లో వైసిపిని ఆదరించాలని స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు హర్షిత్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కమ్మ కండ్రిక, మిట్టూరు గ్రామ పంచాయతీలలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు కాకర్ల వేణు, దేవరాజు నాయుడు, బాబు యాదవ్, సర్పంచ్ భారతి హర్షిత్ రెడ్డికి స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా...? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఢిల్లీ రాణి, ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ మునీంద్ర, నాయకులు చెవిరెడ్డి రఘునాథ్ రెడ్డి, ఎన్ సుధాకర్ రెడ్డి, గణపతి నాయుడు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బాణాసంచా పేలి ఓ కన్నుని పోగొట్టుకున్న పట్టణంలోని కొండ మిట్ట ప్రాంతానికి చెందిన గుమ్మడి హరికుమార్ ముదిరాజ్ (29) అనే వ్యక్తికి ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం రూ.20 వేలు ఆర్థిక సాయమందించారు. ఆయన కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు వల్లమ కన్నయ్య, రమణయ్య, రాజేంద్ర, చిన్న సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తూనికల్లో లోపాలుంటే కఠిన చర్యలు

పజాశక్తి -కోట : తూనికల్లో లోపాలు ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తూనికల ఇన్‌స్పెక్టర్ పి.భరత్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని పలు దుకాణాల్లో తూనికల లోపాలు ఎలా ఉన్నాయి? అని పలు దుకాణాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తూనికల ఇన్‌స్పెక్టర్ పి.భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి తూనికలు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు.అలా సక్రమంగా రెన్యువల్ చేసుకోకపోతే ఏమైనా తేడాలు ఉంటే ఆయా దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోట మండల పరిధిలో ఉండే దుకాణాల్లో ఎలాంటి మార్పులు లేకుండా సక్రమంగా తూనికలు ఉండేలా దుకాణ యాజమాన్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్టాంపింగ్ పై క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ప్రతి దుకాణ యజమాని తూనికలపై అవగాహన చేసుకోవాలని సూచనలు సలహాలను అందజేశామని తెలిపారు.

జనసేన కార్యదర్శిని పరామర్శించిన హరి ప్రసాద్



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇటీవల అధికార పార్టీ వారిచేత దాడికి గురైన పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి పంచాయతీకి చెందిన జనసేన మండల కార్యదర్శి మధుని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ సోమవారం పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే నిర్వహించిన గడప గడపకి కార్యక్రమంలో తమ ఇంటికి కేటాయించిన పత్రాలు చూపించి తన ఇల్లు కొంతమంది నాయకులు అమ్ముకున్నారని చెప్పడంతోనే తలపై 8 కుట్లు పడేలా కొట్టారన్నారు. మధు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పోలీసులను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి, లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, జీడీ నెల్లూరు ఇంచార్జ్ పొన్న యుగంధర్, పీలేరు ఇన్‌చార్జ్ దినేష్, జెంగాలా శివరాం, కార్యదర్శులు పసుపులేటి దిలీప్, ఆనంద్, రవి, యస్వంత్, రాఘవ, పుష్ప, హరీష్ రాయల్, నాగరాజు పాల్గొన్నారు.

పీసీఓఎస్, పీసీఓడిపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న గైనకాలజిస్టు రూప

ప్రజాశక్తి -కోట : కోట మండలం విద్యానగర్ లోని ఎన్ బీకే ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో, కళాశాల డైరక్టరు డాక్టర్ విజయ కుమార్ రెడ్డి సూచలన మేరకు పీసీఓఎస్, పీసీఓడి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి కోట ప్రభుత్వ ఆసుపత్రి పి. రూప గైనకాలజిస్ట్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ పీసీఓసీ, పీసీఓడి గల కారణాలు, సమస్యను ఎలా గుర్తించవచ్చు, ఏవిధంగా ఈ సమస్యను అధిగమించ వచ్చు అనే విషయాలు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థినులు చక్కగా తమ సమస్యలను డాక్టరుకి వివరించి, సలహాలు, సూచనలను తీసుకున్నారు. ముఖ్యంగా ఈ సమస్యతో బాధపడే విద్యార్థినులు చక్కటి ఆహార అలవాట్లతో, క్రమం తప్పని వ్యాయమంలో మంచి ఫలితాలను పొందవచ్చని డాక్టర్ రూప తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి, మహిళా సాధికారత సెల్ కోర్డినేటర్స్ డాక్టర్ యస్. ఇందువతి, డాక్టర్ బి.వాసరి, మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మోటార్ బైక్ ఢీ కొని వ్యక్తి మృతి



ప్రజాశక్తి - గూడూరు టౌన్: మోటారు బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గూడూరు రెండో పట్టణానికి చెందిన రిటైర్డ్ ట్రాన్స్ కో ఉద్యోగి జనార్దన్ రెడ్డి (65) పనుల నిమిత్తం గూడూరు పట్టణంలోని వివేకానంద రోడ్డు సమీపంలో అవతలి వైపునకు రోడ్డు దాటుతుండగా అదే వైపు వెంకటేష్ అనే యువకుడు బైక్ ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించాలని సూచించారు. అతను మార్గ మధ్యలోనే మృతి చెందారన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని బొప్పరాజు పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ పై గురువారం రాత్రి హత్యాయత్నానికి పాల్పడిన అంబారపు సిద్దేక్, అంబారపు ఎర్ర సహేబ్ లను స్థానిక పోలీసులు ఆదివారం అరెస్టు చేసి పుత్తూరు కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై గిరిధర్ బాబు తెలిపారు. నిందితులకు 14 రోజులపాటు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. నిందితులను తిరుపతి సబ్ జైలుకు తరలించినట్లు ఆర్ సి పురం పోలీసులు తెలిపారు. క్షతగాత్రుడు మహమ్మద్ రహీం తిరుపతి సిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. మహమ్మద్ రఫీ ఆరోగ్య పరిస్థితి విష్మయంగా ఉందని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


గర్భిణులకు పౌష్టికారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : మూఢనమ్మకాలపై ప్రచారం మాత్రమే కాకుండా గూడూరు జన విజ్ఞాన వేదిక అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని జె వి వి సభ్యులుగా ఉండటం మాకెంతో గర్వకారణం గా ఉందని జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వేగురు రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్‌ను నిర్వహించారు. గర్భిణులు డాక్టర్ల వద్ద వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్య , వైద్య రంగాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి నెల గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్ల సలహాలు పాటించి గర్భిణీలు సుఖ ప్రసవం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ బాబు , బాలకృష్ణం రాజు , పురుషోత్తం, వరప్రసాద్, డాక్టర్ రాజా పాల్గొన్నారు .

గూడూరు రూరల్ ఎస్ఐగా మనోజ్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు రూరల్ ఎస్ఐ గా మనోజ్ కుమార్ సోమవారం గూడూరు పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన శ్రీహరి కోట ఎస్ఐ గా పనిచేశారు. గతంలో ఇక్కడ ఎస్.ఐ గా పనిచేసిన బ్రహ్మ నాయుడు సాధారణ బదిలీల్లో భాగంగా సూళ్లూరు పేటకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

ఇలగనూరులో జగనన్న ఆరోగ్య సురక్ష



మాట్లాడుతున్న బియ్యపు పవిత్రారెడ్డి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని ఇలగనూరు పంచాయతీలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో లక్షల మందికి ప్రభుత్వం ద్వారా వైద్య సేవలు అందిస్తున్న ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సోమవారం ఒక్కరోజే 418 మంది వైద్య సేవలు అందించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుధీర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి, ఇలగనూరు పంచాయతీ సర్పంచ్ నాగరాజు, ఎంపీడీవో పటాన్ రఫీ ఖాన్, ఏఎన్ఎం నెల్లూరు జ్యోతి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హాథీరాంజీ మఠం ఆస్తులను కాపాడాలి: బాబురావు చౌహాన్



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): బంజారా సంతతికి చెందిన సంత్ శ్రీ హాథీరాం బావాజీ మఠంకు సంబంధించిన ఆస్తులను అక్రమంగా దోచుకుంటున్నారని, మఠంలో ఎన్నో కుంభకోణాలు జరుగుతు న్నాయని అఖిల్ భారత్ బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు, కర్ణాటక మాజీ మంత్రి బాబురావు చౌహాన్ తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యావత్ భారత దేశంలో బంజారాలు ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే సంప్రదాయాలను కలిగి ఉన్నారని, దేశవ్యాప్తంగా దాదాపు 15 కోట్ల మంది బంజారా జనాభా ఉన్నారన్నారు. మఠంకు సంబంధించిన ఆస్తులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత నేడు ఏర్పడిందని, అన్యాక్రాంతం అవుతున్న ఆస్తులను పరిశీలించడానికి తిరుపతి వచ్చానన్నారు. హాథీరాం బావాజీ మఠం ఆస్తులను రక్షించి బంజారాల సాధువులకు, బంజారా భక్తులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మణమూర్తికి మాతృవియోగం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండలం వేపగుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు లక్ష్మణమూర్తి తల్లి దేశమ్మ అనారోగ్యంతో కొద్ది రోజులుగా బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి వేపగుంట కి వెళ్లి మృతి దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి పగడాల సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ మునివేలమ్మ, వైసీపీ నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు వైసీపీలోకి జంప్

ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని మనసముద్రం గ్రామంకు చెందిన గత 10 సంవత్సరాలుగా టిడిపిలో ఉన్న నాయకుడు కనిగనూరు జై శంకర్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి సమక్షంలో జగనన్న చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు మేలు జరుగుతోందని భావించి వైసిపిలో చేరాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజమ్మ, మాజీ సింగల్ విండో చైర్మన్ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.